
# కిటికీ

రెంటాల హనుమత్ ప్రసాద్




"అందుకో ప్రేయసీ! అశ్వవిన్నె పిలుస్తె రా....రా.... నావెంటరా...." అతను చేయి అందిస్తే తను అందుకుంది. ఆ చెయ్యి చల్లగా పంచు ముక్క-లా మృదువుగా వుంది. తన నడుము ఒడిసి పట్టుకుని మెల్లగా శ్వేతాశ్వం మీద కూర్చోబెట్టాడు. మేఘమండలంలోకి పరుగుపెట్టింది అది! కళ్ళు తిరిగినట్లయ్యే అతని మెడ కౌగిలించుకుంటె మృదువుగా పెదవులమీద తన పెదవులతో గట్టిగా ఒత్తిడి. ఒళ్ళంతా పులకరింత. కోరమీసాలు గిలిగింతలు పెట్టాయి.

ప్చ్! బంగారంలాంటి కల ఎన్నడో ఎప్పుడో ఇలాంటి కల వస్తుంది. "లేవవే మొద్దూ" అని అక్క-పిలుస్తే కళ్ళు తెరిచింది తను. సూర్య కిరణాలు కంట్లో మెరమెర లాడాయి. తను అక్క-మీద విసుక్కుంది. ఆ రాకుమారుడెవ్వడో కలలో కూడా తనని సుఖపడనీ... ఎవరో ఒకరు కదిలిస్తారు. ...ఎదురుతుంది. ప్చ్?....

కిటికీ దగ్గర కూర్చుని పోయేవారిని చూస్తూ ఆలోచిస్తున్నది రోహిణి.

ఆమెకనులు అప్పుడే స్కూటరుమీద వెళ తున్న నవదంపతులను చూశాయి. ఎంతఅదృష్టవంతురాలు పార్వతి. తనతోపాటే పదవ తరగతి చదివింది. తనకు పద్దెనిమిది వస్తున్నా యి ఐనా పెళ్ళి పెటాకులూలేవు. మరిపార్వతో తనకంటే ఏడాది చిన్న. బ్యాంకుఉద్యోగస్థుణ్ణి భర్తగా సంపాదించుకుంది స్కూటరు మీద ప్రతి సాయంత్రం సినిమాకనో షికారుకనో వెళ్ళవస్తుంటారు. ఆ అదృష్టం అందరికీ లభిస్తుందా ఏ కొద్ది మందికో తప్పితే. పదివేలు ఇచ్చి భర్తను కొనుక్కుంది. నాన్నకూడా. గవర్నమెంట్ ఉద్యోగస్తుడైతే అంతమాత్రం సంబంధం తనకీ తెచ్చివుండే వాడేమో! సంగీతం మాష్టారుకు అంత తాహతు ఎక్కడ వుంటుంది కుటుంబం గడవడమే అంతంత మాత్రం. ఇక కట్నాలుపోసి తనపెళ్ళి చెయ్యడమనేది అబద్ధం.

"కరుణించరా స్వామి. కరుణించరా...." సన్నగా పాడుతున్న గొంతు లోపలి నుండి రోహిణి చెవిలో పడింది. ప్చ్! బావ పుట్టింటికి తరిమితే అత్తింటి నుండి వచ్చింది అక్క. కట్నం డబ్బు తీసుకురానిదే గడపతొక్కద్దని అన్నాట్ట. నాలుగు వేలు ఎక్కణ్ణుంచి తీసుకు రాగలడు నాన్న. మూడు గదుల పెంకుటిల్లు మీద అక్క పెళ్ళి ఖర్చులకని తెచ్చిన మూడు వేలు వడ్డీతోసహా ఇప్పటికి ఆరువేలయికూర్చుంది ఇక ఇంటి మీద అప్పుపుట్టదు. అక్క కాపురం ఎప్పటికి చక్కబడుతుందో తెలీక తన పెళ్ళి ఎలా చెయ్యాలో తోచక నాన్న దిగులుతో సగంఅయ్యాడు. అమ్మమందులకనిఇంటి ఖర్చులకని పాపం ఎక్కడెక్కడో ఆ డొక్కు సైకిల్ మీద తిరిగి సంగీతంపాఠాలు చెప్పి నెట్టుకు వస్తున్నాడు. తననొక ఇంటిదాన్ని చెయ్యడం ఆయనకు అసంభవం. బావ కరుణించి అక్కను తీసుకు వెళ్ళవలసిందే కాని. లేకుంటే అక్కగతిఇంతే. తమ పరిస్థితికి ఓ మారు గాఢంగానిట్టూర్చింది రోహిణి.

కిటికీలోనుండి రోడ్డుమీద వచ్చేపోయే వారిని పరుగెడుతున్న వాహనాలనూ చూస్తూ వుండిపోయింది. ఉదయం నుండి రాత్రివరకు ఆ కిటికీ దగ్గరే కూర్చుని కాలక్షేపం చేస్తూ వుంటుంది. తల్లీ తండ్రీ చెప్పేపనులనుమధ్య మధ్య చేస్తూ తిరిగి కిటికీ దగ్గరకు వచ్చి కూలబడుతుంది.

ఎదురింటి గదిలో వున్నతను రూమ్‌కి లాక్ చేసి ఓమారు తనవైపు చూడ్డంతో రోహిణి తన చూపులను రోడ్డు మీదకు సారించి చూడకూడదనుకుంటూనే ఓమారు అతనివంక చూసింది. వెనుతిరిగి ఓమారు చూసి రోడ్డుపట్టాడు అతను. అతను కొద్దిగా నల్లగా వున్నా ఒడ్డూ

## అధికారం

"అమ్మా! బిచ్చం...." సన్యాసి కాషాయబట్టలతో ముష్టికి వచ్చాడు.

"ఇంట్లో ఎవరూ లేరయ్యా! అలా పైకి వెళ్ళు" అన్నాడు సుబ్బారావు.

"మీరున్నారుకదా!"

"నాకు అధికారం లేదయ్యాబాబూ!"

"అధికారంలేని ఇంట్లో ఉండేకన్నా నాలా సన్యాసం పుచ్చుకోవడం మంచిది" అనేసి వెళ్ళిపోయాడు సన్యాసి.

—జె. రాధాకృష్ణ (పొన్నూరు)

పొడుపూ వుండి ఆకర్షిస్తున్నాడు.

వారం రోజులయ్యింది అతను ఆ గదిలోకి వచ్చి. ఏమిటలా చూస్తాడు వచ్చినప్పటి నుండి తను అతన్ని గమనిస్తూనే వున్నది. తన వంక ఆరాధనగా చూస్తాడు అతని పేరేమిటో....

"అమ్మాయ్! మంచి తీర్థం పట్రామ్మా!" తండ్రి పిలుపువిని వెనుదిరిగి చూసింది ఉస్సూరుమంటూ పడక్కుర్చీలో కూలబడ్డాడాయన. చెమటతో చొక్కా అంతాతడిసివుంది కండువాతో మొహంతుడుచుకుంటూ రోహిణి వంక ఓ మారు చూసి ఎందుకో దీర్ఘంగా నిట్టూర్చాడాయన.

"అమ్మడూ అమ్మకు మందిచ్చావట్రా"

"ఇచ్చేను నాన్నా" తల తిప్పకుండానే సమాధానమిచ్చింధి రోహిణి

మంచినీళ్ళు అందిస్తూ అక్క అంటున్న మాటలు రోహిణి చెవిలో పడ్డాయి

ఆ మధ్య ఓ కుర్రవాడిని గురించి తెలుసుకుంటానన్నారు కట్నం తీసుకోడనీ, చాలా ఆదర్శాలు కలవాడనీ.... ఆసంబంధంగురించి ఏమైనా తెలిసిందా నాన్నా!"

"హూ" దీర్ఘంగా నిట్టూర్చాడాయన.

ఆ నిట్టూర్పులోనే తెలిసింది రోహిణికి ఆ సంబంధం గురించి.

"ఏం చెప్పమంటావు తల్లీ! అదో మాయ నాటకం. లేకుంటే కట్నం తీసుకోనన్నవాడికి ఘనంగా లాంఛనాలు, ఎక్కిపూరేగడానికి స్కూటర్లూ ఎందుకు చెప్పమ్మా"


"బాగానే వుంది. మరి ఆ భాగ్యానికి ఆ ఏడుపు ఎందుకు కట్నం తీసుకోనని. అంటే రేపు నలుగురిలో నేను చాలా ఆదర్శవంతుణ్ణనని నిరూపించుకోడానికికాబోలు. తీసుకునేది మరో రూపంలో తీసుకుంటూ. ఎంచక్కా రేపు పెళ్ళావిన్ని సాధించొచ్చుగా నిన్ను కట్నంతీసుకోకుండా చేసుకున్నానని. ఈ మధ్య ఇదో ఫాషన్ అయ్యింది. కట్నం మాత్రం తీసుకునే ఉద్దేశ్యం లేదంటూ లాంఛనాలూ.... ఆడపిల్లసొమ్మూ ఘనంగా కావాలంటూ.... వెధవలు కసిగా తిట్టుకుంది రోహిణి అక్క.


"పిచ్చి అక్క! తన పెళ్ళి ఐతే కోరుకుంటున్నదిగానీ ఆసొమ్ముతో తన కాపురంచక్క చేసుకోవచ్చని తెలీదు" అనుకుంది.

"భోజనానికి రా నాన్నా" అంటూ లోనికి వెళ్ళిపోయింది రోహిణి అక్క.

❊ ❊ ❊

అతను చిన్నగా నవ్వాడు అతను అలా నవ్వడంతో రోహిణి మనసుఝల్లుమంది. తనూ చిన్నగా నవ్వి చటుక్కున తలవాల్చుకుంది. "అబ్బ ఎంతబాగా నవ్వుతాడు" అనుకుంటూండగా అమ్మడూ అన్న తల్లిపిలుపుతో విసుగ్గా కిటికీ దగ్గర నుండి కదిలింది ఓ సారి అతని వంక చూసి చటుక్కున కిటికీ దగ్గర నుండి పరుగు పెట్టింది లోనికి సిగ్గుగా అతను చిలిపిగా నవ్వుతుంటే.






"ఏమిటి తల్లీ ఆపరుగులు?"

"ఎందుకు నన్ను పిలేచ్చావో ముందుచెప్పు" విసుగ్గా అన్నది రోహిణి.

"బొత్తిగా అణుకువ లేనిపిల్ల రేపు అత్త గారి ఇంట్లో ఎలా నెట్టుకు వస్తుందో ఏమో. అంతా తండ్రి గారాబం ... అనుకుంటూ గొంతు ఎండుకుపోతున్నది తల్లీ కాసిన్నిమజ్జిగ తేట పట్టుకొచ్చి పెట్టు...."

లోపలికి వెళ్ళి ఒక గ్లాసుతో తెచ్చి తల్లికి ఇచ్చి మళ్ళీ కిటికీ దగ్గరకు వచ్చింది రోహిణి

ప్రతిరోజులాగా కిటికీ దగ్గరికి రావడానికి కొద్దిగా సిగ్గుపడింది. "అతను ఇటువైపే చూస్తున్నాడేమో అతని వంక ఎలా చూడాలి. తనకేమో సిగ్గు అడ్డం వస్తున్నది" బలవంతంగా రోడ్డుమీద నిలిపిన తన దృష్టిని అతని మీదకు మళ్ళించింది. అతను అలాగే నిలబడి రోహిణిని చూస్తూనే నవ్వాడు బనియన్ మీద నిలబడ్డఅతను చొక్కా వేసుకుని రూమ్ లాక్ చేసి "వెళ్ళివస్తానన్నట్లు" కళ్ళతో చెప్పిరోడ్డు మీదకు నడిచాడు.

అతను రోడ్డుమీద నడుస్తూ వెను తిరిగి చూశాడు రోహిణివంక. అతని వంకే చూస్తున్న రోహిణి చిన్నగాచెయ్యికదిలించి సిగ్గుతో కిటికీ రెక్కచాటున మొహం దాచుకుంది.

అతను చిన్నగా నవ్వుకుంటూ వెళ్ళి పోయాడు.

అతను ఎప్పుడు వస్తాడాని ఐదింటికల్లా చక్కగా అలంకరించుకుని కిటికీదగ్గరకు వచ్చి కూర్చుంది.

ఎంతసేపటికీ రాకపోవడంతో నిస్పృహ. ఇంకా రాడేమో అని ఒకటికి రెండుసార్లుఅలా అనుకుంటూ రోడ్డు చివర్న దృష్టినిలిపి అతని కోసం ఎదురుచూస్తూ గడిపివేసింది.

దూరంగా అతను "హమ్మయ్య వస్తున్నాడు అదుగో వచ్చేస్తున్నాడు. అనుకుంటూ సంతోషంగా కనుల చివర్లనుండి చూస్తూవుండిపోయింది.

దూరం నుండే కిటికీవంక చూస్తూవచ్చాడు ఆమెను చూసి చిన్నగా నవ్వేడు తనూ చిన్నగా నవ్వింది. "అబ్బ ఇప్పుడా వచ్చేది నీకోసం ఎప్పటినుండి చూస్తున్నానో తెలుసా" అన్నట్లు.

"ఏం చెయ్యమంటావు డియర్! మా ఆఫీసర్ వెధవ త్వరగా నన్ను ఇంటికి చేరుకోనిస్తేనా" అన్నట్లు ఆమె వంక చూసి రూమ్ తాళం తీసేడు.

తనతో పాటు తెచ్చుకున్న ఫ్లాస్క్ నుండి కాఫీ గ్లాసులోనికి వొంపుకుని నోటి దగ్గర వుంచుకుని "నీవు తీసుకోవూ" అన్నట్లు చూశాడు అర్థింపుగా.

సిగ్గుతో చితికి పోతూ "తప్పు" అన్నట్లు పెదవుల మీద వ్రేలువుంచుకుంది రోహిణి.

అతను చిలిపిగా నవ్వాడు.

తనూ నవ్వింది సిగ్గుగా


అతనూ నవ్వాడు

ఆమె నవ్వింది.

చిలిపి సైగలు.... సిగ్గు.... సంతోషం.... కొత్త కోరికలు.... పులకరింత ...ఇంకెన్నో

* * *

కిటికీ దగ్గర దిగులుగా కూర్చుని వుంది వారం రోజుల క్రితం జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది. ఇదే సమయం. నాన్నబజారునుండి వెళ్ళివచ్చికుర్చీలో కూలబడ్డారు ఆయన ముఖమంతా ఎర్రగా జేవురించివుంది. ఆకనులలో ఎన్నడూలేని వెలితి "ఏమిటి నాన్నగారూఅలా వున్నారు అని తను అడిగేసింది. "ఏమీలేదు" అని ముక్తసరిగాఅని కనులు మూసుకున్నారు



ఆ మెకనులు అప్పుడే స్కూటరుమీద వెళుతున్న నవదంపతులను చూశాయి. ఎంతఅదృష్టవంతురాలు పార్వతి. తనతోపాటే పదవ తరగతి చదివింది. తనకు పద్దెనిమిది వస్తున్నా యింకా పెళ్ళి పెటాకులూలేవు. మరిపార్వతో తనకంటే ఏడాది చిన్న. బ్యాంకుఉద్యోగస్థుణ్ణి భర్తగా సంపాదించుకుంది స్కూటరు మీద ప్రతి సాయంత్రం సినిమాకనో షికారుకనో వెళ్ళవస్తుంటారు. ఆ అదృష్టం అందరికీ లభిస్తుందా ఏ కొద్ది మందికో తప్పితే. పదివేలు ఇచ్చి భర్తను కొనుక్కుంది. నాన్నకూడా. గవర్నమెంట్ ఉద్యోగస్తుడైతే అంతమాత్రం సంబంధం తనకీ తెచ్చివుండే వాడేమో! సంగీతం మాష్టారుకు అంత తాహతు ఎక్కడ వుంటుంది కుటుంబం గడవడమే అంతంత మాత్రం. ఇక కట్నాలుపోసి తనపెళ్ళి చెయ్యడమనేది అబద్ధం.

"కరుణించదా స్వామి. కరుణించదా...." సన్నగా పాడుతున్న గొంతు లోపలి నుండి రోహిణి చెవిలో పడింది. ప్చ్! బావ పుట్టింటికి తరిమితే అత్తింటి నుండి వచ్చింది అక్క. కట్నం డబ్బు తీసుకురానిదే గడపతొక్కద్దని అన్నాట్ట. నాలుగు వేలు ఎక్కణ్ణుంచి తీసుకు రాగలడు నాన్న. మూడు గదుల పెంకుటిల్లు మీద అక్క పెళ్ళి ఖర్చులకని తెచ్చిన మూడు వేలు వడ్డీతోసహా ఇప్పటికి ఆరువేలయికూర్చుంది ఇక ఇంటి మీద అప్పుపుట్టదు. అక్క కాపురం ఎప్పటికి చక్కబడుతుందో తెలీక తన పెళ్ళి ఎలా చెయ్యాలో తోచక నాన్న దిగులుతో సగంఅయ్యాడు. అమ్మమందులకనిఇంటి ఖర్చులకని పాపం ఎక్కడెక్కడో ఆ డొక్కు సైకిల్ మీద తిరిగి సంగీతంపాఠాలు చెప్పి నెట్టుకు వస్తున్నాడు. తననొక ఇంటిదాన్ని చెయ్యడం ఆయనకు అసంభవం. బావ కరుణించి అక్కను తీసుకు వెళ్ళవలసిందే కాని. లేకుంటే అక్కగతిఇంతే. తమ పరిస్థితికి ఓ మారు గాఢంగానిట్టూర్చింది రోహిణి.

కిటికీలోనుండి రోడ్డుమీద వచ్చేపోయే వారిని పరుగెడుతున్న వాహనాలనూ చూస్తూ వుండిపోయింది. ఉదయం నుండి రాత్రివరకు ఆ కిటికీ దగ్గరే కూర్చుని కాలక్షేపం చేస్తూ వుంటుంది. తల్లీ తండ్రీ చెప్పేపనులనుమధ్య మధ్య చేస్తూ తిరిగి కిటికీ దగ్గరకు వచ్చి కూలబడుతుంది.

ఎదురింటి గదిలో వున్నతను రూమ్ కి లాక్ చేసి ఓమారు తనవైపు చూడ్డంతో రోహిణి తన చూపులను రోడ్డు మీదకు సారించి చూడకూడదనుకుంటూనే ఓమారు అతనివంక చూసింది. వెనుతిరిగి ఓమారు చూసి రోడ్డుపట్టాడు అతను. అతను కొద్దిగా నల్లగా వున్నా ఒడ్డూ

## అధికారం

"అమ్మా! బిచ్చం...." సన్యాసి కాషాయబట్టలతో ముష్టికి వచ్చాడు.

"ఇంట్లో ఎవరూ లేరయ్యా! అలా పైకి వెళ్ళు" అన్నాడు సుబ్బారావు.

"మీరున్నారుకదా!"

"నాకు అధికారం లేదయ్యాబాబూ!"

"అధికారంలేని ఇంట్లో ఉండేకన్నా నాలా సన్యాసం పుచ్చుకోవడం మంచిది" అనేసి వెళ్ళిపోయాడు సన్యాసి.

—జె. రాధాకృష్ణ (పొన్నూరు)

పొడుపూ వుండి ఆకర్షిస్తున్నాడు.

వారం రోజులయ్యింది అతను ఆ గదిలోకి వచ్చి. ఏమిటలా చూస్తాడు వచ్చినప్పటి నుండి తను అతన్ని గమనిస్తూనే వున్నది. తన వంక ఆరాధనగా చూస్తాడు అతని పేరేమిటో....

"అమ్మాయ్! మంచి తీర్థం పట్రామ్మా!" తండ్రి పిలుపువిని వెనుదిరిగి చూసింది ఉస్సూరుమంటూ పడక్కుర్చీలో కూలబడ్డాడాయన. చెమటతో చొక్కా అంతాతడిసివుంది కండువాతో మొహంతుడుచుకుంటూ రోహిణి వంక ఓ మారు చూసి ఎందుకో దీర్ఘంగా నిట్టూర్చాడాయన.

"అమ్మడూ అమ్మకు మందిచ్చావట్రా"

"ఇచ్చేను నాన్నా" తల తిప్పకుండానే సమాధానమిచ్చింది రోహిణి

మంచినీళ్ళు అందిస్తూ అక్క అంటున్న మాటలు రోహిణి చెవిలో పడ్డాయి

ఆ మధ్య ఓ కుర్రవాడిని గురించి తెలుసుకుంటానన్నారు కట్నం తీసుకోడనీ, చాలా ఆదర్శాలు కలవాడనీ.... ఆసంబంధంగురించి ఏమైనా తెలిసిందా నాన్నా"

"హూ" దీర్ఘంగా నిట్టూర్చాడాయన.

ఆ నిట్టూర్పులోనే తెలిసింది రోహిణికి ఆ సంబంధం గురించి.

"ఏం చెప్పమంటావు తల్లీ! అదో మాయ నాటకం. లేకుంటే కట్నం తీసుకోనన్నవాడికి ఘనంగా లాంఛనాలు. ఎక్కిపూరేగడానికి స్కూటర్లూ ఎందుకు చెప్పమ్మా"


"బాగానే వుంది. మరి ఆ భాగ్యానికి ఆ ఏడుపు ఎందుకు కట్నం తీసుకోనని. అంటే రేపు నలుగురిలో నేను చాలా ఆదర్శవంతుణ్ణనని నిరూపించుకోడానికికాబోలు. తీసుకునేది మరో రూపంలో తీసుకుంటూ. ఎంచక్కా రేపు పెళ్ళాన్ని సాధించొచ్చుగా నిన్ను కట్నంతీసుకోకుండా చేసుకున్నానని. ఈ మధ్య ఇదో ఫాషన్ అయ్యింది. కట్నం మాత్రం తీసుకునే ఉద్దేశ్యం లేదంటూ లాంఛనాలూ.... ఆడపిల్లసొమ్మూ ఘనంగా కావాలంటూ.... వెధవలు కసిగా తిట్టుకుంది రోహిణి అక్క.

"పిచ్చి అక్క! తన పెళ్ళి ఐతే కోరుకుంటున్నదిగానీ ఆసొమ్ముతో తన కాపురంచక్క చేసుకోవచ్చని తెలీదు" అనుకుంది.

"భోజనానికి రా నాన్నా" అంటూ లోనికి వెళ్ళిపోయింది రోహిణి అక్క.

* * *

అతను చిన్నగా నవ్వాడు అతను అలా నవ్వడంతో రోహిణి మేను ఝల్లుమంది. తనూ చిన్నగా నవ్వి చటుక్కున తలవాల్చుకుంది. "అబ్బ ఎంతబాగా నవ్వుతాడు" అనుకుంటూండగా అమ్మడూ అన్న తల్లిపిలుపుతో విసుగ్గా కిటికీ దగ్గర నుండి కదిలింది ఓ సారి అతని వంక చూసి చటుక్కున కిటికీ దగ్గర నుండి పరుగు పెట్టింది లోనికి సిగ్గుగా అతను చిలిపిగా నవ్వుతుంటే.





సూర్యదేవర
రామమోహనరావు
సీరియల్

త్వరలో
ప్రారంభం!

"ఏమిటి తల్లీ ఆపరుగులు?"

"ఎందుకు నన్ను పిలేచ్చవో ముందుచెప్పు" విసుగ్గా అన్నది రోహిణి.

"బొత్తిగా అణుకువ లేనిపిల్ల రేపు అత్త గారి ఇంట్లో ఎలా నెట్టుకు వస్తుందో ఏమో. అంతా తండ్రి గారాబం ... అనుకుంటూ గొంతు ఎండుకుపోతున్నది తల్లీ కాసిన్నిమజ్జిగ తేట పట్టుకొచ్చి పెట్టు...."

లోపలికి వెళ్ళి ఒక గ్లాసుతో తెచ్చి తల్లికి ఇచ్చి మళ్ళీ కిటికీ దగ్గరకు వచ్చింది రోహిణి

ప్రతిరోజులాగా కిటికీ దగ్గరికి రావడానికి కొద్దిగా సిగ్గుపడింది. "అతను ఇటువైపే చూస్తున్నాడేమో అతని వంక ఎలా చూడాలి. తనకేమో సిగ్గు అడ్డం వస్తున్నది" బలవంతంగా రోడ్డుమీద నిలిపిన తన దృష్టిని అతని మీదకు మళ్ళించింది. అతను అలాగే నిలబడి రోహిణిని చూస్తూనే నవ్వాడు బనియన్ మీద నిలబడ్డఅతను చొక్కావేసుకుని రూమ్ లాక్ చేసి "వెళ్ళవస్తానన్నట్లు" కళ్ళతో చెప్పిరోడ్డు మీదకు నడిచాడు.

అతను రోడ్డుమీద నడుస్తూ వెను తిరిగి చూశాడు రోహిణివంక. అతని వంకే చూస్తున్న రోహిణి చిన్నగా చెయ్యికదిలించి సిగ్గుతో కిటికీ రెక్కచాటున మొహం దాచుకుంది.

అతను చిన్నగా నవ్వుకుంటూ వెళ్ళి పోయాడు.

అతను ఎప్పుడు వస్తాడాని ఐదింటికల్లా చక్కగా అలంకరించుకుని కిటికీదగ్గరకు వచ్చి కూర్చుంది.

ఎంతసేపటికీ రాకపోవడంతో నిస్పృహ. ఇంకా రాడేమో అని ఒకటికి రెండుసార్లుఅలా అనుకుంటూ రోడ్డు చివర్న దృష్టినిలిపి అతని కోసం ఎదురుచూస్తూ గడిపివేసింది.

దూరంగా అతను "హమ్మయ్య వస్తున్నాడు అదుగో వచ్చేస్తున్నాడు. అనుకుంటూ సంతోషంగా కనుల చివర్లనుండి చూస్తూవుండిపోయింది.

దూరం నుండే కిటికీవంక చూస్తూవచ్చాడు

ఆమెను చూసి చిన్నగా నవ్వేడు తనూ చిన్నగా నవ్వింది. "అబ్బ ఇప్పుడా వచ్చేది నీకోసం ఎప్పటినుండి చూస్తున్నానో తెలుసా" అన్నట్లు.

"ఏం చెయ్యమంటావు డియర్! మా ఆఫీసర్ వెధవ త్వరగా నన్ను ఇంటికి చేరుకోనిస్తేనా" అన్నట్లు ఆమె వంక చూసి రూమ్ తాళం తీసేడు.

తనతో పాటు తెచ్చుకున్న ఫ్లాస్క్ నుండి కాఫీ గ్లాసులోనికి వొంపుకుని నోటి దగ్గర వుంచుకుని "నీవు తీసుకోవూ" అన్నట్లు చూశాడు అర్థింపుగా.

సిగ్గుతో చితికి పోతూ "తప్పు" అన్నట్లు పెదవుల మీద వ్రేలువుంచుకుంది రోహిణి.

అతను చిలిపిగా నవ్వాడు.

తనూ నవ్వింది సిగ్గుగా

అతనూ నవ్వాడు

ఆమె నవ్వింది.

చిలిపి సైగలు.... సిగ్గు.... సంతోషం.... కొత్త కోరికలు.... పులకరింత ...ఇంకెన్నో

* * *

కిటికీ దగ్గర దిగులుగా కూర్చుని వుంది వారం రోజుల క్రితం జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది. ఇదే సమయం. నాన్నబజారునుండి వెళ్ళివచ్చికుర్చీలో కూలబడ్డారు ఆయన ముఖమంతా ఎర్రగా జేవురించివుంది. ఆకనులలో ఎన్నడూలేని వెలితి "ఏమిటి నాన్నగారూఅలా వున్నారు అని తను అడిగేసింది. "ఏమీలేదు" అని ముక్తసరిగాఅని కనులు మూసుకున్నారు



పాస్తులు బాగా ఉన్నవాళ్ళే. ఇల్లు చూశాంగా. మహారాణి పేటలో లంకంత ఇల్లు ఉంది. తండ్రికి ఒక్కడే కొడుకు. ఒకతే చెల్లెలు. ఆమెకు ఎప్పుడో పెళ్ళి అయింది. తండ్రి పేరుమోసిన వకీలు. నౌకర్లు, వచ్చీపోయే వాళ్ళతో ఇల్లు ఎప్పుడూ పెళ్లివారి ఇంటిలా ఉంటుంది. కారుకూడా ఉంది."

"అమ్మబాబోయ్. మన వరలక్ష్మి అదృష్ట వంతురాలే. జోడుకూడా బాగుంది. పెళ్ళి కొడుకు సినిమా హీరోలాగే ఉంటాడు."

"ఔను. మీరు పెళ్ళిచూపులప్పుడు అబ్బాయిని చూశారుగా."

"అంతా బాగుంది కాని కట్నం కానుకల గురించి మాట్లాడారా?"

"మనం పెళ్ళికొడుక్కి, పెళ్ళికూతుర్కి ఏం పెట్టినా మన ఇష్టమేనట. వాళ్లు ఇంతా అని అడగరట. మీరు ఏం పెట్టినా పెట్టక పోయినా ఏమీ అపమని హామీ ఇచ్చారు."

"అటువంటి వాళ్ళు ప్రపంచంలో ఉన్నారా అని అనిపిస్తుంది. చెల్లెమ్మా చాలాసంతోషం. ముహూర్తం పెట్టించడానికి ఆలస్యం దేనికి?"

"పెళ్ళి కొడుకు, పెళ్ళి కూతురి జాతకాలు అనువుగా ఉన్నట్టు చూడాలని పెళ్ళికొడుకు జాతకం అడిగాం. వాళ్ళకు అటువంటి నమ్మ కాలు లేవట. కాని మా సంతృప్తి కోసం అడిగితే అబ్బాయి పుట్టుక వివరాలు ఇచ్చారు. మనం జాతకచక్రం వేయించి చూడాలి."

"దానికేం చెల్లెమ్మా. నాకు తెలిసిన ఒక గొప్ప జ్యోతిష్య పండితుడు ఉన్నాడు. అతడి చేత అబ్బాయి జాతకం రాయించి వరలక్ష్మి జాతకంతో పోల్చి చూడమంటాను."

"ఏమోయ్ లక్ష్మయ్యా. ఏదో జ్యోతి ష్కుడు అంటున్నావు?" అంటూ లోపలినుంచి వెంకటరావుగారు వచ్చారు.

"ఏం లేదు వెంకటరావు. విశాఖ సంబంధం కుదిరినట్టు చెల్లెమ్మ చెబితే నాకు తెలిసిన నమ్మకమైన జ్యోతిష్కుడు ఉన్నాడు, అబ్బాయి, అమ్మాయి జాతకాలు అతడికి చూపెడదాం అని అంటున్నాను."

"నిజమే లక్ష్మయ్య నేను నాపైకు ఆఫీసు పనితోనే సతమతవుతూ ఉంటాను. మా పురోహితుడికి జ్యోతిష్యంరాదు. కానీ, అతడు ఓ జ్యోతిష్కుడినో చూపి పెడతానని అతడికి కబురు పంపుదామని అనుకుంటు- న్నాను. ఇంతలో నువ్వు వచ్చావు."

"దానికేముంది వెంకటరావు. వరలక్ష్మి నీకు కూతురైతే, నాకుకూడా కూతురు కాదా. జాతకాలు ఇలా ఇవ్వు."

"ఇదిగో కాఫీ" అంటూ రామాయమ్మ కాఫీ తెచ్చి భర్తకీ, లక్ష్మయ్యగారికీ అందిం చింది.

మూడు రోజుల తర్వాత లక్ష్మయ్యగారు డీలాగా వచ్చారు.

"ఏం లక్ష్మయ్యా! అలా ఉన్నావేం?" వెంకటరావుగారు లక్ష్మయ్యగారిని పలక రించారు.

"జాతకాలు చూపెట్టారా అన్నయ్యగారూ" అని రామాయమ్మగారు అడిగారు.

"చూపెట్టాను చెల్లెమ్మా. ఒక జ్యోతి ష్యుడు కాదు, ఇద్దరికి చూపెట్టాను. కాని ఎలా చెప్పాలో తెలియటంలేదు. ఇద్దరూ పెదవి విరిచారు."

"జాతకాలు కలవలేదా?" అని వెంకటరావు గారు అడిగారు.

"నిక్షేపంలా కలిసాయి."

"మరి పెళ్ళికొడుక్కి ప్రాణభయం...."

"అదీ లేదు. పెళ్లికొడుకు పెళ్ళి అయిన వెంటనే కారాగార శిక్ష అనుభవిస్తాడట. ఏదో హత్యలాంటి నేరమే చేయవచ్చునట. ఎందుకైనా మంచిదని మరొక జ్యోతిష్కునికి చూపెట్టా, అతడు ఉరిశిక్ష తప్పదని చెప్పాడు."

"ఇది నమ్మదగిందేనా లక్ష్మయ్యా." అని వెంకటరావుగారు ప్రశ్నించారు.

"ఈ రోజుల్లో పెళ్ళికూతుళ్ళను కట్నాల కని హత్య చేస్తున్నారట. అటువంటి!...." రామాయమ్మగారు మాట పూర్తి చేయలేక పోయింది.

"మరి వాళ్ళు కట్నాలు అడగడమే లేదు కదా!" అని లక్ష్మయ్యగారు అన్నారు.

"దాంట్లోనే ఉంది కిటుకు కాబోలు. మన ఇష్టానుసారంగా అబ్బాయికి, అమ్మాయికి నగలు, సామాన్లు, రొక్కం పెట్టవచ్చునన్నా రుగా. తీరా పెళ్ళి అయ్యాక ఇది తక్కువైం దని, అది ఇవ్వలేదని అమ్మాయిని వేధించ వచ్చు." అని వెంకటరావుగారు అన్నారు.

"మీరిద్దరూ సావకాశంగా మంచి చెడ్డలు ఆలోచించుకుని పెళ్ళివారికి జవాబు రాయండి." అని సలహా ఇచ్చారు లక్ష్మయ్యగారు రామా యమ్మగారు అందించిన కాఫీతాగుతూ.

నెల రోజుల తర్వాత——

"ఒసేవ్! చూశావా? ఎంత ఘోరం జరి గిందో! ఆ లక్ష్మయ్య అంత నీచానికి దిగు తాడని ఎన్నడైనా ఊహించగలిగామా?" అంటూ వెంకటరావుగారు అప్పుడేవచ్చిన శుభ లేఖను రామాయమ్మగారికి అందించారు.

"ఏమిటండీ. అంత కంగారు పడిపోతు న్నారు" అంటూ ఆమె శుభలేక అందుకుంది.

"అయ్యో! బంగారంలాంటి సంబంధం ఆ మాయగాడు లక్ష్మయ్య పన్నినపన్నాగంలో పడి వదులుకున్నాం. ఇప్పుడు ఆ సంబంధం తన కూతురికే కుదుర్చుకున్నాడు ఆ కృత- ఘ్నుడు."

"మహారాజులాంటి సంబంధం. జన్మల్లా ప్రాణమిత్రుడిలా మసిలి, ఎటువంటి వెన్ను పోటు పొడిచాడో ఆ దుర్మార్గుడు. మనకు అంత అన్యాయం చేసి వాడుమాత్రం ఏం బాగుపడతాడులే...." అంటూ భార్యాభర్తలు శాపనార్థాలకు దిగారు. ❋


రూ. 1,25,000/- విలువగల బహుమతులు గెలుచుకోండి - ప్రవేశ రుసుము లేదు

మొదటి బహుమతి: టెలివిజన్ లేదా మిక్సర్ గ్రైండర్

కన్సొలేషన్ బహుమతులు: చైన్‌లింక్ స్కీమ్ కింద సరికొత్త మోడల్ టూ-ఇన్-వన్ రూ. 250లకే. ఈ ప్రక్క గళ్ళలో అంకెలను 4 నుండి 12 వరకు ఉపయోగించి నిలువుగా, అడ్డంగా, ఏ విధంగాకూడిన మొత్తము 24 వచ్చే విధంగా ఉండాలి. ఒక అంకెను ఒక సారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను 15 రోజులలోగా పంపండి.

| | | |
|---|---|---|
| 8 | 7 | 12 |
| 13 | 9 | 5 |
| 6 | 11 | 10 |

| | | |
|---|---|---|
| 7 | | |
| | 8 | |
| | | 9 |

GENEVA ELECTRONICS (AH)
POST BOX NO. 9132 DELHI-110 051